# జననం నీవే.. గమనం నీవే...



మొదటిపేజీ తరువాయి...
ఆనుక్షణం తాను ఎదుగుతూ ఒదిగిపోతూ అప్యాయత అనురాగాలను పంచుతూ తనకంటూ ఓ కుటుంబాన్ని ఏర్పరచుకుని సంసార సాగరంలో సంపూర్ణ మహిళగా తన జన్మకు సార్థకతను చాటు కుంటుంది. దేవుడు చేసిన ప్రపంచంలో మహిళ ఓ అద్భుత సృష్టి. అందుకే సనాతన ధర్మంలో సంపూర్ణ మహిళ గురించి కవులు కార్యేషదాసి, కరణేషు మంత్రి.. భోజ్యేషు మాత.. అంటూ గొప్పగా కీర్తించారు. కవులు రచయితలు ఎన్నో పాటలు పాడి రచనలు చేశారు. మహిళల గొప్పతనాన్ని ఔదరా న్ని వివరిస్తూ చెప్పారు. మహిళ లేకుంటే ఈ మానవాళికి మనుగడే లేదని చెప్పాలి. దేశం, రాజ్యం, జాతీ, భాష, సాంస్కృతిక బేదాభావాలకు తావు లేకుండా మహి ళలందరు జరుపుకునే ఉత్సవమే అంతర్జాతీయ మహిళ దినోత్సవం...

### మహిళ దినోత్సవ ఏర్పాటు..

పురుషుడి జీవితంలో మహిళ పాత్ర మరువలేనిది. ఆమె చేయూత అనిర్వచనీయం . మహిళలకు ప్రత్యేక గుర్తింపు నివ్వాలని మహిళ దినోత్సవాన్ని నిర్వహించి వారి త్యాగాలను కీర్తించడం సాగుతుంది. అమెరికా సామ్యవాద పార్టీ 1908

## నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం

చార్మి 8 న నిర్వహించారు. జర్మన్, ఆస్ట్రియా, డెన్మార్క్, రష్యా, స్విట్జర్లాండ్ దేశాలు వేర్వేరుగా జరుపుకునేవారు. 1914 మార్చి 8న అమెరికాలో జరిగిన ఇంటర్నేషనల్ డీప్ ఆర్మెం ట్వర్కర్స్ ఆఫ్ యూనియన్ సమ్మె జరిగిన రోజునే మహిళ దినో త్సవాన్ని జరుపుకోవాలని నిర్ణ యించారు. చరిత్రలో మహిళలు జరిపిన పోరా టాలు, ఉద్యమాలను గుర్తించిన ఐక్యరాజ్య సమి తి 1996 మార్చి 8న అధికారికంగా అంతర్జా తీయ మహిళ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. అప్పటి నుంచి ఆయా దేశాల్లో మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ మహిళా లోకాన్ని గౌరవంగా కీర్తిస్తున్నాయి.

### మహిళ దినోత్సవ ప్రాముఖ్యత..

ఆర్థిక సామాజిక, రాజకీయాల్లో మహిళలకు ప్రాధన్యత కల్పించడంతో పాటు గుర్తింపు, గౌరవం, ప్రేమను పంచే దినోత్సవంగా జరుపుకోవాలని తొలినాళ్లలో నిర్ణయించారు. ఈ మేరకు సాధరణ ఉత్సవంగా ప్రారంభమై మహిళ దినోత్సవము సామ్యవాద రాజకీయ ఘటనగా రూపు మార్చుకొని రాను రాను ప్రపంచంలో ఆయా సంస్కృతిలో మహిళ దినోత్సవం మిళితమై పోయింది.

భారతదేశంలో మహిళ కార్మికులను సంఘటితం చేసేందుకు కార్మికోద్యమం పెద్ద ఎత్తున చేపట్టారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నాటి నుండి భారత దేశంలో కూడా అధికారికంగా మహిళ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారు.

### శాస్త్ర సాంకేతికతలో నారీ ముందడుగు..

భారతదేశ అభివృద్ధిలో విజ్ఞానం (సైన్స్), సాంకేతికత (టెక్నాలజీ) కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు కూడా విశేష కృషి చేస్తు న్నారు. అయినప్పటికీ, భారతీయ మహిళలు వివిధ సవాళ్లను ఎదుర్కొంటూనే తమ ప్రతిభను నిరూపించుకుంటు న్నారు. భారతదేశంలో అనేక శా.వేత్త మహిళలు తమ పరిశోధనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. సి.వి. రమన్, ఏ.పి.జె. అబ్దుల్ కలాం, హోమీ భాభా వంటి శా.వేత్తలతో పాటు టెస్సీ థామస్, కాళ్పనా చావ్లా, సునీతా విలియమ్స్, గగన్‌దీప్ కంగ్, ఇంద్రానూయి వంటి మహిళలు కూడా భారత దేశాన్ని గర్వించేటట్టు చేశారు. ఇస్రో లాంటి సంస్థ ల్లో మహిళా శా.వేత్తలు చంద్రయాన్, మంగళ యాన్ ప్రాజెక్టుల విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

### సవాళ్లు, పరిష్కార మార్గాలు...

మహిళలు విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగేందుకు అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. లింగ వివక్ష, విద్యా అవకాశాల లోపం, కుటుంబ భాధ్యతలు, వృత్తి జీవితంలో సమతుల్యత కల్పించుకోవాల్సిన అవసరం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, మహిళలు వాటిని అధిగమిస్తూ విజయం సాధిస్తున్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలు మహిళలకు ప్రత్యేక స్కాలర్షిప్లు, మెంటోర్‌షిప్ ప్రోగ్రామ్లు, ఉపకారవేతనాలు అందించడం ద్వారా వారి ప్రగతిని వేగవంతం చేయాలి.

## ఉచిత బస్సు పథకంలో కండిషన్లా

"మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం జిల్లా స్థాయి వరకే పరిమితం అని చెప్పడం మోసం. అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేక ఇలాంటి సాకులు చెబుతున్నారు. ఆదిలోనే యూటర్న్ తీసుకోవడం అంటే ఇదే మరి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు దాటినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేశారు. రాష్ట్రాల్లో పర్యటిస్తూ విహార యాత్రలు చేశారు. పథకం అమలుకు ముందే ఇన్ని నిబంధనలు పెట్టిన ఈ ప్రభుత్వం రేపు పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చే సరికి నియోజకవర్గం, మండల పరిధి వరకే ఫ్రీ అంటుందేమో" అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణమేనని షర్మిల స్పష్టం చేశారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా అంతా ఉచితమే ఆధార్ కార్డు చూపిస్తే చాలుఎంతదూరమైనా జీరో టికెట్ అని వివరించారు. "ఇటువంటి మంచి పథకాన్ని, అతి తక్కువ ఖర్చుతో మహిళలకు మేలు జరిగే హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకా మనసు రావడంలేదు. నెలకు రూ.350 కోట్లు మహిళల కోసం ఆర్టీసీకి ఇవ్వడానికి ప్రభుత్వానికి ధైర్యం చాలడంలేదు. మహిళలకు భద్రత కల్పించే విషయంలో కూడా లాభనష్టాలు చూడాలా? తక్షణం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండాలని మహిళల తరఫున కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## భగవద్గీత శిక్షకురాలు ఉమా దేవికి సత్కారం



అక్షరవిజేత,భీమవరం :

మహిళ దినోత్సవాన్ని పుర స్కరించుకుని భీమవరం నరసయ్య అగ్రహారంలో భగవద్గీత శిక్షకురాలు గణేశన ఉమాదేవిని సత్కరించారు. మీకోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రతి ఆదివారం 120 మంది చిన్నారులకు సోమేశ్వర స్వామి ఆలయంలో ఉచితంగా భగవద్గీతపై శిక్షణ అందించడం గొప్ప విశేషమని అన్నారు. ఏడాది కాలంగా ఉమాదేవి అందిస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. అనంతరం ఉమాదేవి ని సత్కరించారు. కార్యక్రమంలో చినమిల్లి భాగ్యలక్ష్మి, బొనం భవానీ, కునపరెడ్డి పూర్ణకళ, లక్ష్మి, ఈశ్వరి, సుకన్య, సూర్య ప్రభ, కొమ్ము శ్రీనివాస్ మహిళలు పాల్గొన్నారు.





# మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు




ముందుగా జరుపుకునుట ఈ కార్యక్రమానికి హాజరు అగుట చాలా సంతోషంగా ఉందన్నారు.

జాతి, సమాజం, కుటుంబ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో విజయకేతనం ఎగురువేస్తారని అన్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ %ఁ% చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్, అఖిలభారత శరీర అవయవదాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గూడూరు సీతామాలక్ష్మి సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయమని తెలిపారు. సమాజానికి మంచి సేవలు అందిస్తున్న సీతా మహాలక్ష్మికి సన్మానం చేయుట ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మని అన్నారు. బాలికలు, మహిళలు తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని, స్వీయ ఆత్మ రక్షణపై దృష్టి పెట్టడమే కాకుండా భద్రత, రక్షణ గురించి అవగాహన పెంపొదించు కోవాలని సూచించారు. మహిళలు, బాలికలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుని, బలంతో పాటు చురుకుదనం పెంపొందించు కోవడం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే సమర్ధ వంతంగా స్పందించడం ఎలాగో నేర్చుకోవాలని తెలిపారు. ఎన్నో చట్టాలు, హెల్ప్ లైన్ లు అందుబాటులో ఉన్నాయని, వాటి వివరాలు తెలుసుకోవాలన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆడపిల్లలు ఆత్మరక్షణ శారీరక మరియు మానసిక ధృఢత్వాన్ని అలవర్చు కోవాలని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. ప్రతి సమస్యని ఒంటరిగా ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఏ విధంగా ఆత్మస్థైర్యంతో ఉండాలో తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు గురించి ప్రణాళిక అమలు చేయటంలో భాగంగా చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చి మహిళలు, బాలికలుపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మహిళలు, బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్య వంతమైన జీవితాలను గడపాలని తెలిపారు.బాలికలు వారు కోరుకున్న చదువులు, ఆరోగ్యంతో పాటు రక్షణ కల్పిస్తే నవసమాజ నిర్మాణానికి పునాది పడుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపి ఎస్సి కార్పోరేషన్ జనరల్ మేనేజరు కె.సత్యవేణి, సహాయ సొసైటీ నిర్వాహకులు జిల్లెళ్ళ సత్య సుధామ, కృపానివాస్ సోషల్ సెర్వీసెస్ నిర్వహకురాలు మైలాబత్తుల జ్యోతి, సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గూడూరు సీతామహాలక్ష్మి, దాసి సౌజన్య, జెస్టాన్లీ శోభితా, యం.ఆలిస్ మేరీ, కటికతల జయమణి, కుసుమ విజయ కుమారి మైలాబత్తుల విజయ కుమార్, ఎక్కువ సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయాలు

ద్వారా భర్తీ చేయటంతో పాటు మిగిలిన పోస్టులకు పదోన్నతులతో పూరించాలని మార్గదర్శకాలు జారీ. జెడ్పీ సీఈవోలుగా 50 శాతం ఐఏఎస్ అధికారులను నియమించాల్సి ఉంది. అయితే తాజా నిర్ణయం ప్రకారం ఐఏఎస్‌లు లేనిచోట పదోన్నతులతో భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. ఉన్నత విద్యామండలి, ప్రత్యేక కమిటీల సిఫార్సుల మేరకు రాష్ట్రంలో ప్రైవేటు విశ్వ విద్యాలయాలను అనుమతిస్తూ రూపుదిద్దుకున్న చట్ట సవరణ బిల్లుపై మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం.

372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ .

విశాఖపట్నం సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు ఉచితంగా భూమి కేటాయించాలని నిర్ణయం.

రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజీకి ఉచితంగా భూమి కేటాయించాలనే ప్రతిపాదనలకు ఆమోదం.

పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు.లిక్కర్ షాపుల్లో సొండి కులాలకు నాలుగు షాపులు కేటాయించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.టూరిజం పాలసీ 2024-29కు ఆమోదం. పీపీపీ పద్ధతిలో పర్యాటక ప్రాజెక్టులు.. ప్రపంచ ప్రమాణాలతో అభివృద్ధిఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ వృద్ధి వ్యూహానికి ఊతమిస్తూ సీనియర్, సెక్యూర్డ్, రేటెడ్, లిస్టెడ్, రీడీమబుల్, టాక్సబుల్ నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్స్ బాండ్లు విడుదల ద్వారా రూ.9000 కోట్లు

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు !

అక్షర విజేత,అమరావతి

సమాజంలో అనుక్షణం అవమానాలు, అపార్థాలను అధిగమిస్తూ సాధారణ కూలీ స్థాయి నుండి అంతర్జాతీయ కాయకి ఎదుగుతున్న మహిళలపై వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దుర్మార్గమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటన్నింటినీ దిగమింగుకుని తట్టుకుని నిలబడే వ్యక్తిత్వం కేవలం మహిళలకే ఉందన్నారు. సమాజంలో ఇప్పటికీ బాధించబడుతున్న మహిళ లోకం పురుషులకు మార్గదర్శకంగా ఉంటున్నారని గుర్తుచేశారు.మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వారి అభ్యున్నతి కోసం చంద్రబాబు పలు విధానాలను తీసుకు వస్తున్నట్లు చెప్పారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా మహిళల నాయకత్వం సవాళ్లు పురోగమించే మార్గాలపై నిర్వహించిన చర్చా కార్యక్రమం ఎంతో ఆసక్తికరంగా కొనసాగింది. మహిళను విమర్శించాలంటే వ్యక్తిత్వ హననానికి పాల్పడుతుండడం దుర్మార్గం అని తెలిపారు. ప్రతి ఇంటిలో ఆడపిల్లవి జాగ్రత్త అనే చెప్పే బదులు మగపిల్లాడికి జాగ్రత్తలు చెప్పి బయటకు పంపే రోజులు రావాలన్నారు.పోలీసులకు 6 నెలల మెటర్నటీ సెలవులను మరో 3 నెలలు పెంచడానికి కృషి చేయాలని మహిళా పోలీస్ శ్రుతి విన్నవించారు. చిన్నారులను సంరక్షిస్తూనే ప్రజలను రక్షించే వెసులుబాటు కల్పించాలని కీర్తన మహిళ విజ్ఞప్తి చేసింది.ఇటీవల సీఎం చంద్రబాబు పిల్లలను ఎక్కువ కనడంపై చేసిన ప్రకటనపై ఆసక్తికరమైన చర్చ కొనసాగింది. ఏపీ సబ్ఆర్డినేట్ రూల్స్ ప్రకారం ఇద్దరికే మెటర్నటి బెన్‌ఫిట్లుండడం వల్ల వచ్చే చిక్కుల గురించి శ్రు తి తన అభిప్రాయాలను వెల్లడించింది.ఈ సూచనలు పై స్పందించిన హెూం మంత్రి అనిత మెటర్నటీ బెన్‌ఫిట్‌లను పెంచడంపై సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రతిపాదనపై నిర్ణయం తీసుకుంటామన్నరు. ఆడబిడ్డలను రక్షించడంతో పాటు మగపిల్లలను సరిగ్గా పెంచడం కూడా తల్లిదండ్రుల బాధ్యత అని అనిత అభిప్రాయపడ్డారు.విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు కృషిని ప్రశంసించిన హెూంమంత్రి అనిత, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమిషనర్లు రాజశేఖర్ బాబును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్త, ఏపీఎస్పీ బెటాలియన్స్ ఐజీ బి.రాజకుమారి, లా అండ్ ఆర్డర్ ఏఐజీ సిద్ధార్థ్ కౌశల్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, ఏఎన్‌యూ కాలేజ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ సరస్వతి రాజు, వాసవ్య మహిళా మండలి ఛైర్మన్ చెన్నుపాటి కీర్తి, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు, ఎన్టీఆర్ కమిషనరేట్ డిప్యూటీ కమిషనర్ కెజివి సరిత, అవేరా సంస్థ సహ వ్యవస్థాపకులు చాందిని చందన తదితరులు పాల్గొన్నారు.

## ఆకివీడు - దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి...

అక్షరవిజేత,ఆకివీడు:

శుక్రవారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకివీడు - దిగమర్రు నేషనల్ హైవే 165 కు భూ సేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆకివీడు - దిగమర్రు నేషనల్ హైవే 165 భూ సేకరణకు సంబంధించిన వర్గీకరణ విషయంలో ఎన్ హెచ్-165 ఎలైన్మెంటుకు ఇవ్వవలసిన 3-ఏ భాగంగా భూమి వర్గీకరణ విషయంలో రెవెన్యూ రికార్డులను ఆధునికరించి, సంబంధిత నోటిఫికేషన్ దరిమెల భూమిని పరిశీలించాలన్నారు. ఈ భూమిలో ఉన్న కట్టడాలు, భూములు, చెట్లు, తదితరాలకు సంబంధించి వీడియోలు, ఫోటోలుతో కూడిన నిర్దిష్ట సమాచారాన్ని రికార్డు చేసుకోవాలన్నారు. 3-ఏ నోటిఫికేషన్ పబ్లికేషన్ తదుపరి ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు మరియు పబ్లికేషన్ చేసిన ధ్రువపత్రములును కాంపిటెంట్ అథారిటీ ఫర్ ల్యాండు ఎక్విజిషన్ కు అందజేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సదస్సుకు ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సంజీవ నాయుడు, భూ సేకరణ అధికారి జె.శివ శ్రీనివాసు, జిల్లా రిజిస్ట్రారు ఎల్.వెంకటేశ్వర్లు, జిల్లాసర్వే అధికారి కె.జాషువా, జిల్లా కలెక్టరేటు ల్యాండు సెక్షన్ సూపర్డెంటు సి.హెచ్. రవికుమార్, డిప్యూటీ తహశీల్దారు జి.కళ్యాణి, ఎన్ హెచ్ 165 పరిధిలోని ఏడు మండలాలు తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదానికి గురైన పామాయిల్ తోటను పరిశీలించినఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అటవీ ప్రాంతంలో కార్చిచ్చు తో సమీపంలోని ఆయిల్ పామ్ తోట దగ్ధం**

**అక్షర విజేత జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి సెక్షన్ పరిధిలోని పి .అంకంపాలెం అటవీ ప్రాంతంలో గురువారం కార్చిచ్చు రేగింది. ఫారెస్ట్ అడవితోపాటు పక్కన ఉన్న పామాయిల్ తోట పాకలగూడెం, కామయ్య పాలెం, రాచన్నగూడెం గ్రామాల మధ్య ఉన్న సుమారు 20 ఎకరా ల్లోని వెదురు, మారుజాతి తదితర అటవీ మొక్కలు అగ్నికి ఆహుత య్యాయి. ఈ ఘటనలో అటవీ ప్రాంతానికి సమీపంలోని పాకలగూడెంనికి చెందిన సర్పంచి సరియం రాజుకు చెందిన ఆరు ఎకరాల పామాయిల్ తోట కూడా పూర్తిగా దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగ డంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం పర్యటించారు. అగ్ని ప్రమాదానికి గురైన పామాయిల్ తోటను పరిశీలించి బాధితులను పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు అడిగితెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# హర్ష వ్యక్తం చేసిన ఏ ఐటియుసి

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లేయిముల విషయాన్ని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శాసనసభలో లేవనెత్తడం పట్ల జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం ఏఐటీయూసీ హర్షం వ్యక్తం చేసింది.

ఆ మేరకు జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, తాడేపల్లిగూడెం ఏరియా అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, వర్కింగ్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ కార్యదర్శి అత్తిలి బాబీ కోడే సాయి బాలాజీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ విషయంలో భవన నిర్మాణ కార్మికులలో నెలకొన్న ఆందోళనను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం శాసనసభ దృష్టిలో పెట్టడం హర్షణియమని, ఆయన గత సమావేశాల్లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారనీ , ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సహనానికి శాంతికి సాధికారతకు మహిళలు స్ఫూర్తి

**పట్టణంలో 25 మంది మహిళా మూర్తులకు సత్కారం...**



**అక్షరవిజేత,భీమవరం :**

సహనానికి శాంతికి సాధికా రతకు మహిళలు స్ఫూర్తి అని, ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నోరం గాల్లో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు సతీ మణి పులపర్తి సత్యవేణి అన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీవిజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో కోపా కళ్యాణ మండపంలో ఇన్నర్ వీల్ క్లబ్ సహకారంతో భీమ వరం పట్టణంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 25 మంది మహిళా మూర్తుల ను సత్యవేణి చేతుల మీదుగా వారినిసత్కరించారు.ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు గంధం రమాదేవి, సభ్యులు అరేటీ రాణి, గంధం శ్రీదేవి, చీడే అమ్మాజీ జ్యోతి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ నిర్మల జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ మహిళలు తమ శక్తిని తెలుసుకోవాలని, ప్రస్తుత ప్రపంచంలో తామేంటో నిరూపించాలని, మహిళలు రంగాల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మహిళ సాధికారత ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ నిర్వహించి మాట్లాడారు. పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలలో ఉత్తమ సేవలు అందిస్తున్న 25 మంది మహిళలను సత్కరించామని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సమంతపూడి మణి, ఎస్ జయశ్రీ, సూరిశెట్టి కల్పన, శ్రీకరి, ఎండి షాహనాజ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.




# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రమణ

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ మైన వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన వంతు పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుందని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయం జనరల్ మేనేజర్ జి.ఎన్.వి.రమణ వెల్లడించారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని గమిని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు రీజియన్ మెగా ఎంఎస్ఎమ్ఈ ఔట్రీచ్ ప్రోగ్రాం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్న,మధ్య తరహా, సుష్మ పరిశ్రమలకు రుణాలను ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా వారం రోజులుగా ప్రధాన నగరాలు, పట్టణాలలో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికపరంగా ఎంతో చైతన్యవంతమైన తాడేపల్లిగూడెంలో బ్యాంకు ఏలూరు రీజియన్ తరఫున మెగా ఎం ఎస్ ఎం ఈ ఔట్రీచ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశామన్నారు. ఖాతాదారులను చైతన్య పరచడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. చిన్న,మధ్య తరహా, సూక్ష్మ పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాంటి వారికి




వీలైనంత తొందరగా తమ బ్యాంకు రుణ సదుపాయం ఏర్పాటు చేస్తుందన్నారు. అలాగే తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించాలని కూడా ఆయన సూచించారు. ఏదో ఒక పరిశ్రమను స్థాపించి తాను ఉపాధి పొందడంతో పాటు మరొక పది మందికి ఉపాధి కల్పించాలని ఆశయం కలిగిన ప్రతి ఒక్కరిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక పరంగా తాడేపల్లిగూడెం పట్టణం ఎంతో చైతన్యవంతమైందన్నారు. కాలక్రమంలో కొంతమంది కనుమరుగవ్వడం, ఇతర ప్రాంతాలకు కూడా వర్తక, వాణిజ్య, పరిశ్రమలు విస్తరించడం వంటి కారణాలతో కొంత ప్రభావం తగ్గిందన్నారు. తిరిగి తాడేపల్లిగూడెం పట్టణానికి పూర్వ వైభవం తీసుకురావడానికి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారం ఉంటుందని బ్యాంకు జి.ఎం. రమణ ప్రకటించారు. బ్యాంకు ఏలూరు రీజినల్ ఆఫీస్ హెడ్ నాంపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ వికసిత్ భారత్ లో భాగంగా వారం రోజులు పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో ఏలూరు రీజియన్ పరిధి విస్తరించి ఉందన్నారు. రూ. 9,419 కోట్లు టోటల్ బిజినెస్ గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 103 కోట్లు లీడ్స్ జనరేట్ చేయడంతో పాటు, 48 కోట్లు ఇన్ ప్రిన్సిపుల్ రుణాలుగా మంజూరు చేయడం జరిగిందని రీజనల్ హెడ్ నాంపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్న, మధ్య తరహా, సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన ఎంఎస్ఎమ్ఈ పథకం గురించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రోత్సాహకాలు గురించి ఎం ఎల్ పి చీఫ్ మేనేజర్ గాదంశెట్టి వెంకటేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డ్వాక్రా మహిళలకు రూ.20 కోట్లు రుణాలు అందజేశారు. అలాగే పారిశ్రామికవేత్తలకు రుణ మంజూరు పత్రాలు, నమూనా చెక్కులను చీఫ్ మేనేజర్ రమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ హెడ్ లు ఎస్.కిరణ్ కుమార్, సంతోష్ సాకేత్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మంగపతి రావు, తాడేపల్లిగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రవి అగర్వాల్, డిసిసిబి మాజీ డైరెక్టర్ మైలవరపు గోపాలకృష్ణ, బ్యాంకు ఏలూరు రీజియన్ పరిధిలోని బ్రాంచీల మేనేజర్లు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అలరించిన సంగీత కచేరి



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

త్యాగరాజ స్వామి 84వ ఆరాధనోత్సవాల్లో భాగం గా శ్రీ త్యాగరాజ గాన సభ ఆధ్వర్యంలో స్థానిక డివిఆర్ కళాశాల ఐదవ రోజు నిర్వహించిన సంగీత కచేరి శ్రోతలను అలరింపజేసింది.ఈ సభలో వల్లూరి సరస్వతి, వి.వి.బి.వి విజయలక్ష్మి దుర్గ సంగీత కచేరీ చేశారు. వైలన్ పై భాగవతుల సీతాపతి రావు (హైదరాబాద్), బులుసు రవికుమార్ (హైదరాబాద్)సహకారం అందించారు. బివిఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకులు, శ్రీ త్యాగరాజ గాన సభ గౌరవాధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, అధ్యక్ష, కార్యదర్శులు గరికిపాటి బాపయ్య శర్మ, సరస్వతుల హనుమంతరావు, బిజెపి నాయకులు కర్రి ప్రభాకర బాలాజీ, తెలుగు సాహితీ సమాఖ్య మాజీ అధ్యక్షులు కొపల్లె శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు యద్దనపూడి సుబ్బారావు, పట్టణ ప్రముఖుడు లింగంపల్లి గాంధీ, బివిఆర్ కళాకేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి.టి. వెంకన్న,సభ్యులు అడ్డగర్ల వెంకటేశ్వరరావు, ప్రకాష్ , సత్యనారాయణ పాల్గొన్నారు




# కోటనందూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరీ రాజు మార్గదర్శకంలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవ రావు పర్యవేక్షణలో కోటనందూరు ఎస్ఐ టీ. రామకృష్ణ మరియు వారి పోలీస్ సిబ్బంది అల్లిపూడి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఈరోజు(శుక్రవారం )అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం లో పి. కొట్టాం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ శేఖర్ తమ వైద్య సిబ్బందితో హాజరై, బాలికలకు ఆరోగ్య సూచనలు అందజేశారు.



ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత, భద్రత, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన కల్పించి, విద్యార్థినులకు ఆత్మరక్షణ, చట్ట పరమైన అవగాహనపై స్పష్టమైన వివరాలు అందించారు. పోలీస్ మరియు వైద్య శాఖల సమన్వయంతో బాలికలకు ఆరోగ్య సంరక్షణ, హక్కులు, భవిష్యత్తు అవకాశాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ మాట్లాడుతూ, మహిళలు సమాజంలోని బలమైన శక్తి. వారి రక్షణ, అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలి. మీలోని ప్రతిభను వెలికితీసుకుని ముందుకు వెళ్లాలని విద్యార్థినులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి రాజేశ్వరి మరియు ఉపాధ్యాయ సిబ్బంది, అల్లిపూడి మహిళా పోలీస్ లు ఎం భవాని, ఎన్ వేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు




అక్షర విజేత చీమకుర్తి

. స్థానిక చీమకుర్తి లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థుల తల్లులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారికి ఆటలు, పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వై. రామకృష్ణ పాల్గొని మహిళలను తక్కువ చేసి చూడకూడదని మహిళ శక్తి దేశానికి ఎంతో అవసరమని స్త్రీలను గౌరవించాలని, సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అరాచకాలను, అత్యాచారాలను వరకట్న సమస్యలను నిర్మూలించాలని ఆడవారిని అని రంగాలలో ఎదిగే టట్లు సహకరించి ప్రతి ఒక్క పౌరుడికి స్త్రీలకు మార్గదర్శకంగా ఉండాలని వారి జీవితాల్లో ఎప్పుడు వెలుగుని నింపాలని ఉపన్యాసం ఇచ్చారు. కార్యక్రమ చివరలో ఆటల పోటీలలో గెలిచిన తల్లులకు ప్రిన్సిపాల్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థులతో పాటు మహిళా ఉపాధ్యాయనీలందరూ కూడా పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి








అక్షర విజేత చిలకలూరిపేట

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. అంతర్గాతీయ మహిళా దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకోవడమే గాక కొంత సామాజిక సేవా దృక్పదం కూడా కలిగిఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమాజసేవలో ఉన్న డాక్టర్లు కందిమల్ల జయమ్మ లావు అరుణ , మధులత లతో ప్రముఖ సేవా సంస్థ అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జాస్తి విష్ణు లను సన్మానించారు. 100 మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి కొత్త చీరలను డాక్టర్ గట్టు రంగారావు సహకారంతో అందజేశారు. దీంతో పాటు దివ్యాంగురాలైన మహిళకు జాష్టి ప్రమీల సహకారంతో వీల్ చైర్ అందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రటరీ నార్నే జయలక్ష్మి , క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ ,క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్ లో 22 మంది ఎంపిక




అక్షర విజేత చిలకలూరిపేట

స్థానిక డి ఆర్. ఎన్. ఎస్. సి. వి. ఎస్ కళాశాల ఆధ్వర్యంలో మల్టీ నేషనల్ కంపెనీలు అయినటువంటి కనెక్ట్ సొల్యూషన్ , ఆల్డిజీ వారిచే కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బైరా సుజాత తెలిపారు . కనెక్ట్ సొల్యూషన్ , హెచ్ ఆర్ అజయ్ గోవిందరాజు కోఆర్డినేటర్ సలీంలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 150 మంది విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కలిగిన 22 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు , వైస్ ప్రెసిడెంట్ కందిమళ్ల సాంబశివరావు , సెక్రటరీ ఎంవీఎస్ కుమార్ జాయింట్ సెక్రెటరీ బేతంచర్ల రామకోటేశ్వరరావు కోశాధికారి బి రామలింగేశ్వర రావు , ప్రిన్సిపాల్ బైరా సుజాత , ఏవో చుండి వెంకన్న రావులు , పాల్గొని ఎంపిక అయిన విద్యార్థులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు .

# పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల వేడుకలు

అక్షర విజేత కోటనందూరు.




కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు ఆదేశాలతో, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు ఆధ్వర్యంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న 14 మంది గ్రామ




మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు మహిళా పోలీస్‌లను ఎస్ఐ టీ. రామకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా పోలీసుల సేవలను ప్రశంసించారు. అలాగే, పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా హాజరై మహిళా పోలీసుల కృషిని గౌరవించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్చి ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా అల్లిపూడి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించామని మరియు మహిళల రక్షణ, భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. మహిళా ఉద్యోగుల పట్ల గౌరవంతో 14 మంది గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు నలుగురు మహిళా పోలీసులు, మహిళా స్వీపర్ కు సన్మానం జరిపించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు లేనిదే ఏ కుటుంబం ముందుకు సాగదని, మహిళను గౌరవించే ఏ దేశమైనా సుభిక్షంగా ఉంటుందని, ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సన్మానం పొందిన మహిళా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విస్తృతస్థాయి సమావేశం

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి




ఏలేశ్వరంలో ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు రమణరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే.శ్రీనివాసరాజు, జోనల్ అధ్యక్షులు డిఎంఆర్ రాజు (జోన్ -2),జోనల్ కార్యదర్శి ఏ.రామారావు(జోన్-2)లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఆర్టీసీ అధికారులు ఉద్యోగులకు విధిస్తున్న అన్యాయమైన, అక్రమ పనిస్మెంట్లను దుయ్యబట్టారు. ముఖ్యంగా ఏలేశ్వరం డిపో మేనేజర్ టిమ్ డ్రైవర్ ఎస్వీ రమణ ను, కాకినాడ డిపో మేనేజర్, టిమ్ డ్రైవర్ ఆర్ అబ్బులను, 1/2019 సర్కులర్ కు విరుద్ధంగా సస్పెండ్ చేయడం, విసి అండ్ ఎండి ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడం ఏమిటని, ఇంకా ఉద్యోగులు ఇతర డిపోలకు రిలీవింగ్ పేరుతో ఏకపక్షంగా పంపివేయడం, ఆర్టీసీ ఆదాయ వనరుగా ఉన్న డ్రైవర్, కండక్టర్లను ఈపీకే, కేఎంపిఎల్, పేరుతో వేధించడం, సర్కులర్ ఉన్న సిక్కులపై జీతాలు ఇవ్వక నిరాకరించడం, సర్కులర్ ప్రకారం మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వకపోవడం ఏమిటని, ఆర్టీసీ అధికారులు సిబ్బందిని మానసికంగా ఒత్తిడికి గురి చేయడం వలన చాలా మంది అనారోగ్యం పాలై చనిపోవడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా ఆర్టీసీ అధికారులు ఈ వేధింపులు ఆపాలని ముఖ్యంగా డ్రైవర్ ఎస్ వి రమణను, డ్రైవర్ ఆర్ అబ్బులు పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి,తక్షణమే డ్యూటీ లోకి తీసుకొని పక్షంలో ఈ ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకుంటుందని అవసరమైతే ప్రభుత్వం వద్దకు వెళ్లి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కార్యదర్శి ఏవి రావు,ఏలేశ్వరం డిపో అధ్యక్షులు కే.కామేశ్వరరావు,కార్యదర్శి కే. త్రిమూర్తులు,కాకినాడ డిపో అధ్యక్షులు గోవిందు,కార్యదర్శి చక్రం,తుని డిపో అధ్యక్షులు ఎమ్మెస్ ఎన్ రాజు,కార్యదర్శి సాయిరాం,ఏలేశ్వరం,కాకినాడ,తుని డ్రైవర్లు,కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెంటు పట్టాల పంపిణీ, టిడ్కో ఇళ్ల కేటాయింపులో చేసిన అవినీతే వైసీపీని 11స్థానాలకు పరిమితం చేసింది : మాజీమంత్రి ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట

– చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన వైసీపీమం బాత్రి అవినీతిపై సొంత పార్టీ వారే కోర్టులను ఆశ్రయించారు : ప్రత్తిపాటి.

– సెంటు పట్టాలు.. ఇళ్ల కేటాయింపు సహా అన్నిమార్గాల్లో అవినీతికి పాల్పడిన చరిత్ర సదరు మంత్రిది : పుల్లారావు

– టీడీపీప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి పేదలకు ఇళ్లు కేటాయిస్తే.. వైసీపీప్రభుత్వం వాటిపై కూడా డబ్బులు వసూలుచేసింది : పుల్లారావు.

– రాష్ట్రంలోని టిడ్కో ఇళ్ల సముదాయంలో మౌలికవసతులు కల్పించి, తక్షణమే పేదలు నివాసముండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : పుల్లారావు.

" పేదలందరికీ ఇళ్లు, సెంటు పట్టాల పంపిణీతో నివాసయోగ్యానికి వీలుకాని భూముల్ని, కొండలు..గుట్టలు... వాగులు.. కుంటల పక్కన 33లక్షల ఇళ్లపట్టాల పంపిణీ ముసుగులో వైసీపీ ప్రభుత్వం రూ.7,800కోట్లకు పైగా అవినీతికి పాల్పడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

పేదల సొంతింటి కల సాకారం చేసే సదుద్దేశానికి విరుద్ధంగా జగన్ సర్కార్ వ్యవహరించిందని, కేంద్రప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ నిధులకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా మొక్కుబడిగా ఇళ్ల నిర్మాణం పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజల్ని వంచించిందని ఆయన స్పష్టం చేశారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం.. సెంటు పట్టాల పంపిణీ అంశంపై శుక్రవారం ఆయన సభలో మాట్లాడారు.

చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రిపై సొంతపార్టీ వారే కోర్టుకు వెళ్లారు...పేదల ఉసురు తగిలే వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది..

పనికిరాని భూముల్ని పేదలకు ఇళ్ల పట్టాలుగా ఇవ్వడమేగాక, భూమిచదును పేరుతో వేలకోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర వైసీపీప్రభుత్వానిదేనని పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లనిర్మాణంపై దృష్టిసారించిందన్నారు. ఆ క్రమంలో రూ.643కోట్లు ఖర్చుచేసి, దాదాపు లక్షా14వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వ హయాంలో 95శాతం వరకు పూర్తైన



టిడ్కోఇళ్ల నిర్మాణాన్ని కూడా వైసీపీప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. మిగిలిన 5 శాతం పనులు కూడా చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా 3.12లక్షల పేద కుటుంబాలను రోడ్లపాలు చేసిందన్నారు. పేదల ఉసురు తగిలే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందనేది కాదనలేని వాస్తవమని పుల్లారావు స్పష్టంచేశారు. వైసీపీప్రభుత్వంలో చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహిచింన అవినీతి మంత్రిపై సొంతపార్టీవారే కోర్టును ఆశ్రయించారని, ఇళ్ల కేటాయింపు సహా, అన్నిరకాలుగా అన్నిమార్గాల్లో అవినీతికి పాల్పడిన చరిత్ర సదరు మంత్రిదని పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగనంత అవినీతి గత ప్రభుత్వంలో తన నియోజకవర్గంలోనే జరగడం బాధాకరమని ప్రత్తిపాటి తెలిపారు.

టీడీపీప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి పేదలకు ఇళ్లు కేటాయిస్తే.. వైసీపీప్రభుత్వం వాటిపై కూడా డబ్బులు వసూలుచేసింది..

టీడీపీప్రభుత్వంలో ఇళ్లకేటాయింపులో ఎక్కడా రాజకీయ జోక్యానికి తావులేకుండా, వేలెత్తి చూపడానికి వీల్లేకుండా ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి పేదలకు ఇళ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆ విధంగా కేటాయించిన ఇళ్ల నంబర్లను కూడా మార్చేసి మరీ వైసీపీప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.50వేల నుంచి లక్ష వరకు వసూలు చేసిందని పుల్లారావు తెలిపారు. ఈ సమస్యలపై కూటమిప్రభుత్వం వెంటనే దృష్టి సారించి పేదలకు అన్యాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీమంత్రి సభ సాక్షిగా డిమాండ్ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో మొత్తం 5,520 కి గాను, 4,512 టిడ్కో ఇళ్లు పూర్తయ్యాయని, వాటిని ఆనాడు మంత్రి నారాయణ స్వయంగా పరిశీలించడం కూడా జరిగిందన్నారు.

నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లను తక్షణమే నివాసముండటానికి ఇష్టపడే పేదవారికి కేటాయించాలి...

ప్రస్తుతం రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లలో నివసించడానికి ఎవరైతే ఇష్టపడతారో వారికి వెంటనే కేటాయించినట్లైతే, అన్ని ఇళ్లలో దీపాలు వెలుగుతాయన్నారు. నిరుపయోగంగా ఉంచేబదులు తక్షణం ఇళ్లలోకి పేదలు చేరే మార్గంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. టిడ్కో గృహ సముదాయంలో దుకాణాల నిర్మాణం.. పార్కుల ఏర్పాటు వంటివి త్వరితగతిన పూర్తిచేసి పేదలు గృహ ప్రవేశం చేసేలా చేస్తే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని పుల్లారావు సూచించారు. అద్దెలకు ఉంటూ ఇబ్బంది పడే పేదలు టిడ్కో ఇళ్లలో నివాసం ఉండటానికి ఆసక్తిగానే ఉన్నారని ఆయన చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో ఈ దిశగా ఆలోచన చేసి టిడ్కో ఇళ్లలో నివాసం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలా ఉండే వారికి సంవత్సరం తర్వాత ఇళ్లపై పూర్తి హక్కులు కల్పిస్తే బాగుంటుందని పుల్లారావు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు కూడా అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి మారటోరియం ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు కొంత వెసులుబాటు ఇచ్చినట్టవుతుందన్నారు. ఇలా చేస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే కూటమిప్రభుత్వ లక్ష్యం, చంద్రబాబు కల సాకారమవుతాయని మాజీమంత్రి సూచించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి లక్షలాదిగా తరలి రావాలి



అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి లో బీహెచ్ఎస్ఆర్ ఆనంద్ ఎడ్యుకేషనల్ సొసైటీ నందు ఈనెల 14వ తేదీన జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గోపాలపురం నియోజకవర్గంలోని ముఖ్య నేతలతో ఆవిర్భావ సభ ప్రయాణ ఏర్పాటుపై. సమీక్ష సమావేశాన్ని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ పరిశీలకులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14 వ తారీఖు న జరిగేటటువంటి జనసేన పార్టీ ఆవిర్భవ దినోత్సవం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు గోపాలపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇన్చార్జి డి సువర్ణ రాజు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆయనకు సముచిత స్థానం కల్పిస్తారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఎన్డీఈ కూటమితో సమర్థవంతంగా పనిచేస్తున్నారని

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు



పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు. జనసేన అధినేతను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసే వరకు జన సైనికులు కష్టపడి పని చేయాలన్నారు. నియోజవర్గంలో ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ప్రయాణ ఏర్పాట్లు, తదితర అంశాలను ముఖ్య నేతలతో చర్చించి ఆవిర్భవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ముఖ్య అతిథి ఎమ్మెల్యే. చిర్రి బాలరాజును. జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ , రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీ మెంబర్ వై శ్రీనివాసులను గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండలం, గోపాలపురం, నల్లజర్ల, అరక తిరుమల మండలాల జనసేన అధ్యక్షులు కా ట్నం గణేష్, డి నరసింహమూర్తి, దేవరపల్లి జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు పసుపులేటి శివ నాగ ప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు, జీకే, సిద్ధ తాతబ్బాయి, సింగ్, సూరిశెట్టి బాలు, వీర మహిళలు మాధవి, కే సీతారత్న సూర్యకుమారి, తదితర జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ అధికారులతో యనమల సమీక్ష

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఇవాళ(శుక్రవారం )శాసన మండలి సభ్యులు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీకి కోటి ఆరు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, సబ్సిడీతో వీటిని ఈనెలాఖరు నాటికి రైతులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి,కొయ్యా శ్రీను గాడి రాజబాబు, యనమల లక్ష్మణరావు, అంకంరెడ్డి రమేష్,పెంటకోట భాస్కర సత్యనారాయణ,అరిగెల నర్సింహమూర్తి,కొయ్యా కేశవ్ పోలిశెట్టి రామలింగేశ్వర రావు,సాధనాల నూకరాజు, వ్యవసాయ శాఖ అధికారులు అశోక్ బాబు, చంద్రశేఖర్, నర్సింహం తదితరులు పాల్గొన్నారు.



# క్షత్రియులకు అండదండగా ఉంటాం...



**ఏపీ క్షత్రియ సంక్షేమ, అభి వృద్ధి సంస్థ చైర్మన్ కనక రాజుసూరి స్పష్టీకరణ...**

**విజయవాడలో డైరెక్టర్లతో కలిసి పదవీ ప్రమాణస్వీకారం చేసిన కనకరాజుసూరి...**

అక్షరవిజేత,భీమవరం:

రాష్ట్రంలోని క్షత్రియులకు అన్ని విధాలుగా అండదండగా ఉం టానని ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సంక్షేమ,అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు(కనకరాజు సూరి) అన్నారు. విజయవాడలో శుక్రవారం డైరెక్టర్లతోపాటు ఆయన బాధ్యతలు స్వీకరిం చారు. కార్పొరేషన్ ఎండీ మహేశ్వరరెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కనకరాజుసూరి మాట్లాడుతూ తనకు అవకా శం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలి పారు.క్షత్రియుడు అంటే త్యా గానికి, సేవాగుణానికి, ధర్మా నికి ప్రతీక అన్నారు.అటువంటి క్షత్రియుల్లో పేద వర్గాల అభి వృద్ధికిప్రభుత్వంక్షత్రియకార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కార్పొరేషన్ బాధ్యతలు చేప ట్టిన తాము రాష్ట్రంలోని క్షత్రి యులను అభివృద్ధి, సంక్షేమం లో ముందుకు నడిపేలా పాటు పడతామన్నారు. క్షత్రియు యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామ న్నారు. ప్రభుత్వం నుంచి క్షత్రియ కార్పొరేషన్‌కు తగి నన్ని నిదులు కేటాయించేలా చేసి వాటితో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని కనకరాజుసూరి ఉద్ఘాటిం చారు.క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పేరిచర్ల వెంకట శ్రీని వాస్‌రాజు(సుభాష్) మాట్లాడు తూ కూటమి ప్రభుత్వ సహకా రంతో రాష్ట్రంలోని క్షత్రియుల పురోగతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. సమాజ క్షేమం నిత్యం సేవాభావంతో మెలిగే క్షత్రియులకు అండదండగా కార్యక్రమాలను నిర్వహిస్తా మన్నారు. క్షత్రియులను అందర్నీ ఒకే తాటిపైకి తెచ్చి ప్రగతిబాటలో మరింత ముం దుకు సాగేలా చేస్తామని సుభాష్ అన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ వేగేశ్న కనకరాజుసూరితోపాటు డైరెక్టర్లుగా పేరిచర్ల సుభాష్ (నరసాపురం లోక్‌సభ నియో జకవర్గం),అద్దేపల్లి ప్రతాప్ రాజు(రాజంపేట), భూపతి రాజుశ్రీకృష్ణవర్మ(ఉండి),చేకూరివెంకటరామ రాజు(నిడదవోలు), జయప్రకాష్ నారాయణరాజు దంతు లూరి(విజయవాడ సెంట్రల్), మంతెన సత్యనా రాయణ రాజు(రాజమండ్రి సిటీ),పొత్తూరికృష్ణంరాజు(ఉంగుటూరు), రామకృష్ణంరాజు యండు కూరి(ఉంగుటూరు), రామచంద్రరాజు,నంబూరి(చింతలపూడి),స త్యనారాయణరాజు దెందుకూరి(అమలాపురం), వెంకటసత్యనారాయణరాజు(గన్నవరం), యరకరాజు సత్య హరిహరరాజు(భీమవరం)లు పదవీ ప్రమాణస్వీకారం చేశారు.

# కనకాంబరాలు, మల్లెపూలతో బాలత్రిపుర సుందరి దేవికి అలంకరణ...

అక్షరవిజేత,భీమవరం :



భీమవరం మెంటేవారి తోట లోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి కనకాంబరాలు, మల్లెపూలతో పూజ చేసి ప్రత్యే క అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో అమెరికా కు చెందిక గంటా బాలాజీ, శిరీష దంపతులచే కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కనకాంబరాలు, మల్లెపూలతో పూజలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పొంగూరులో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు




**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో**

మర్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామంలో పొంగూరు మెయిన్ అంగన్వాడి సెంటర్లోఅంగన్వాడి కార్యకర్తలు ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళా మణి నీకు ఎంతటి సహనమని ఎన్ని ఆశ భంగం గ ఎదురవని అవనీల వదిలిపెట్టవుగా నీ చిరునవ్వుని మహిళలు ఎందులో తక్కువ కాదని ప్రతి రంగంలోనూ ఉంటూ వారి యొక్క ప్రతిభను నిరూపిస్తున్నారు మహిళలు వారు త్యాగాల్ని గుర్తింపుగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు మరియు అన్ని పరిస్థితులలో వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు స్త్రీలను గురించి మరింత తెలుసుకోవడానికి తన చిన్నతనం నుండి ఒక శ్రీ తన జీవితంలో అనేక పాత్రలను పోషించుతూ వస్తుంది పెళ్లయ్యాక భార్య తల్లి అవుతుంది మహిళా హక్కుల గురించి తన ప్రాముఖ్యతను తెలియజేస్తుంది , మహిళలు అన్ని పాత్రల్లో తన ప్రతిభను గుర్తిస్తారు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, పి సులోచన ఆర్ ధనలక్ష్మి ,పి మస్తానమ్మ ,పి. పెంచల లక్ష్మ ఈశ్వరమ్మ పిల్లలు తల్లిదండ్రులు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు,



# రహదారుల్ని కాపాడండి మహాప్రభు



**అక్షరవిజేత,. కైకలూరు**

ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోరా అధికారులారా స్థానిక కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరు కలిదిండి ప్రధాన రహదారి సుమారు 22 అడుగులు ఉండాల్సి ఉండగా ముఖ్యంగా రాచపట్నం ఆరు తెగల పాడు గ్రామాల నందు 22 అడుగుల రోడ్డు ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవు దీనికి ప్రధాన కారణం రహదారి మొత్తం బుసక మరియు పలువురు ఆక్రమణదారుల కబంధహస్తాలలో నిండి ఉండటమే సదరు విషయంపై ఆర్ అండ్ బి పంచాయతీ పోలీస్ రెవిన్యూ అధికారులు దృష్టి సారించడం లేదని వాహనదారులు తీవ్ర అసహనాన్ని అధికారులపై వ్యక్తం చేస్తున్న పరిస్థితి స్థానిక కైకలూరు నియోజకవర్గ కైతులూరు కలిదిండి మండల పోలీసు వారు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు సూచనలు ఇవ్వడం జరిమానా విధించడం జరుగుతుంది అయితే వాహనదారులు ప్రయాణించే రోడ్లు ఆక్రమణలకు గురైనప్పటికీ వాటిని పట్టించుకోవడంలేదని అధికారులపై వాహనదారులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు సమన్వయం చేసుకొని ప్రమాదాలకు నిలయంగా మారిన కైకలూరు కలిదిండి ప్రధాన రహదారి నీ ఆక్రమణ లు మరియు బుసక నుండి విముక్తి కల్పించాలని వాహనదారులు కోరుతున్న పరిస్థితి.

# జంగారెడ్డిగూడెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**అక్షరవిజేత., జంగారెడ్డిగూడెం**

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన దేశంలో భారతీయ మహిళల శక్తి గొప్పదని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం వి రమణ తెలిపారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సిల్వి ఆదేశాలతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో ఎం వి రమణ పాల్గొని మహిళల యొక్క శక్తిని గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే సమస్యలు, ఆర్థిక స్వావలంబన, పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు నిలదొక్కుకునే తీరు, ఉద్యోగాలలో మహిళల పోరాట పటిమ గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్లీవ జోజి పాల్గొని అంగన్వాడి టీచర్లకు బహుమతులను అందజేశారు.



# సర్వేను విజయవంతంగా నిర్వహించండి..




## పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం.. జిల్లాలో 8వ తేదీ నుంచి పి-4 సర్వే..

**అక్షరవిజేత., ఏలూరు:**

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి. ఈనెల 8నుంచి చేపట్టే పి-4 సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో పి-4 సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేపై ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మండల సచివాలయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి-4 సర్వే నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్(పి-4) సర్వే కు కార్యాచరణ రూపొందించిందన్నారు. జిల్లాలో ఈనెల 8వ తేదీ నుండి గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించి ఈనెల 16వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. అనంతరం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈరోజు ఇక్కడ అందించిన శిక్షణ కార్యక్రమ వివరాలను ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తమ పరిధిలోని గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు అధనంగా సామాజికంగా, ఆర్ధికంగా ఉన్నతస్థాయిలో ఉన్న కుటుంబాలు తమ సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా పి-4 విధానం ముఖ్య ఉధ్యేశమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్ట్ రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పధకాలపై ఈ సర్వే ఏలాంటి ప్రభావం చూపబోదన్నారు. సర్వేద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్ధవంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. యాప్ లో పొందుపర్చిన 27 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించాల్సివుంటుందన్నారు. ఆయా కుటుంబాలకు ఏమైనా అపోహలు ఉంటే వాటిని తొలగించి సర్వేను ఈనెల 16వ తేదీ నాటికి విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. ఎంఎస్ఎంఇ సర్వేను రానున్న 24 గంటల్లో ుగింపుచేయాలన్నారు. ఇప్పటికే 84 శాతం పూర్తిచేశారని, మిగిలిన దానిని వెంటనే పూర్తిచేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హెూమ్ కు సంబంధించిన వివరాలను వెంటనే సేకరించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో నిర్ధేశించిన పలు అంశాల్లో ఉత్తమ ప్రగతి కనబర్చిన ఎంపిడివోలను ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు.

సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సిపివో వాసుదేవరావు పి-4 సర్వే నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు ఉధ్యాన శాఖ డిడి ఎస్. రామ్మోహన్, డిసివో శ్రీనివాస్, డిఎస్ఓ వై. ప్రతాప్ రెడ్డి, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా కేర్ సెంటర్ సందర్శించిన తోట...





**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం పట్టణంలోని ఏఎస్ఎన్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తలసేమియా కేర్ సెంటర్ ను టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి సందర్శించి తలసేమియా బాధితులకు అందిస్తున్న వైద్య చికిత్ససేవలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీతారామలక్ష్మీ మాట్లాడుతూ తలసేమియా బాధితుల ఆరోగ్యంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్టుద్వారా చేస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 50 లక్షల రూపాయలు విరాళం ఇచ్చి చిన్నారుల ప్రాణాలు కాపాడుతున్నారని భీమవరంలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నపిల్లల ఆరోగ్యరక్షణకై ఏఎస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత అల్లూరి సూర్యనారాయణరాజు సేవాతత్పరతో వారి బ్లడ్ బ్యాంకు ద్వారా కావలసిన రక్తాన్ని ఉచితంగా తలసేమియా బాధితులకు అందిస్తూ అవసరమైన వైద్య ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడడం అభినందనీయమన్నారు. ఎస్ఎన్ రాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత అల్లూరి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకోసం గుండె శాస్త్ర చికిత్స ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ పి.చంద్రశేఖర్ వర్మచే 4 వేల రూపాయల గుండెవైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్య సహాయాన్ని అందిస్తున్నామని త్వరలోనే తలసేమియా మల్టీస్పెషల్టి కేర్ సెంటర్ ప్రారంభించనున్నామని తెలిపారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అనేకమంది చిన్నారులు తల సేమియా వ్యాధితో మరణిస్తున్నారని వారందరినీ కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఈరోజు తలసేమియా చిన్నారులను పరామర్శించిన తోట సీతారామలక్ష్మిని ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ గుండెశాస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ పి.చంద్రశేఖర్ వర్మ మాట్లాడుతూ కరోనా సమయంలో అనేక లక్షలమంది ప్రాణాలను కాపాడిన మాకు తలసేమియా చిన్నారులను కాపాడాలని సదుద్దేశంతో ఈరోజు వారికి ఉచిత వైద్యపరీక్షల నిర్వహిస్తూ వైద్య సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి.రామకృష్ణంరాజు, డాక్టర్ పి.రాణిచంద్ర, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.దుర్గాప్రసాద్ ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ విధాత్రి ఏ.ఎస్.ఎన్ రాజు ట్రస్ట్ సభ్యుడు వేమిరెడ్డి హరికృష్ణ భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నశిమబేగం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల నాగబాబు రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు ములుగుర్తి శివాని స్థానిక టిడిపి నాయకులు కోరిపల్లి శ్రీనివాస్ చౌదరి ములుగుర్తి శ్రీనివాసరావు చోడిశెట్టి నారాయణస్వామి కొల్లిపాకుల దుర్గాప్రసాద్ చించినాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ద్వారా నాణ్యమైన అన్ని రకాలు మందులు కొనుగోలుపై 80శాతం డబ్బులు ఆదా అవుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- దేశంలో 15 వేలు జనరిక్ మందులు షాపుల ద్వారా ప్రజలకు రూ.7,500 కోట్ల రూపాయలు ఆదా కలుగుతుందన్నారు
- జనరిక్ మందులు షాపుల ఏర్పాటు ద్వారా యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ.



**అక్షరవిజేత,భీమవరం:**

శుక్రవారం స్థానిక శ్రీ వెంకటే శ్వర స్వామి దేవస్థానం ఏదుట - కోపల్లె వారి కాంప్లెక్సులో షాపు నెంబరు 16 లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ( జనరిక్ మందులు షాపు) ను కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంయుక్తంగా సందర్శించారు. షాపులో ఉన్న అన్ని రకాల మందులను పరిశీలించి, ప్రతి రోజు వచ్చి మందులు కొనుక్కునే ప్రజలతో వారు మాట్లాడారు. జనరిక్ మందులు షాపుకు వచ్చి ప్రతిరోజు మందులు కొనుగోలు చేసుకునే ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. మందులు మంచి క్వాలిటిగా ఉంటున్నాయని, బాగా పనిచేస్తున్నాయని బయట మార్కెటు కన్నా 80 శాతం డబ్బులు ఆదాయం అవుతుందని చెప్పడంతో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఖర్చులను తగ్గించడానికి, ప్రత్యేకించి నిరుపేదలు మరియు మధ్యతరగతి వర్గాల వారికి ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ద్వారా నాణ్యమైన మందులు కొనుగోలు ద్వారా 80 శాతం డబ్బు ఆదాఅవుతుందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో 15 వేల షాపులు ఉన్నాయని, మన ఆంధ్రప్రదేశ్ లో 280 షాపులు ఉన్నాయన్నారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా షాపుల సంఖ్య 25 వేలు పెంచుతామని, జనరిక్ మందుల షాపుల ద్వారా దేశంలో 7,500 కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందన్నారు. మంచి బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసిన మందులు తక్కువ ధరలకు లభించడం వలన ప్రజల్లో అపోహలు అనుమానాలు ఉన్నాయని, వీటిని తొలగించడానికి ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జనరిక్ షాపులు ఏర్పాటు కొరకు నిరుద్యోగ యువత ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని, అర్హతలను పరిశీలించి వెనువెంటనే షాపులు ఏర్పాటు చేసుకునుటకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. కిడ్నీ, లివరు, గుండె, కేన్సరు, అన్ని రకాల వ్యాధులకు రెండు వేలుకుపైగా మందులు దొరుకుతాయన్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబాలుతో పాటు ఉన్నత కుటుంబాలు వారు కూడా వినియోగించు కోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మంచి బ్రాండు ఉన్న కంపెనీలు తయారైన క్వాలిటీ మందులను కొనుగోలు చేసుకున్నట్లయితే బయట మార్కెటుతో పోల్చితే 100 రూపాయలు అయ్యేది కేవలం 20 రూపాయలకే మందులు కొనుక్కోవచ్చునన్నారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర షాపులు ఏర్పాటు చేసుకునుటకు యువతీ, యువకులు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకుని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. షాపులు ఏర్పాటుకు వివిధ బ్యాంకులు విరివిరిగా రుణాలు మంజూరు అవుతాయని, ప్రతిరోజు అమ్మకాలపై 20 శాతం కమీషను ద్వారా ఆదాయం వస్తుందని, ప్రతినెల ప్రోత్సాహం కింద 20 వేల రూపాయలు అందజేస్తామన్నారు. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద జనరిక్ షాపులు ద్వారా మందులు కొనుగోలు వలన కలిగే లాభాలు హెూర్డింగ్స్, గోడ పత్రికలు ద్వారా ప్రచారాలు చేయిస్తామని, పేషెంట్లకు వారి బంధువులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. భానూనాయక్,జిల్లా డ్రగ్ కంట్రోలరు అధికారి షేక్ అభిత్ ఆలీ,జనరిక్ షాపు నిర్వాహకులు జి.చంద్రసుధీర్, జి.రాధ,మందులు కొనుక్కునే ప్రజలు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.